ఆదాయం సమకూరితేనే అభివృద్ధి

● డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

మరిపెడ: ఆదాయం సమకూరితేనే అభివృద్ధి సాధ్యమవుతుందని డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. మరిపెడ మున్సిపాలిటీ బడ్జెట్ సమావేశం గురువారం మున్సిపల్ చైర్మన్ గుగులోతు సింధూర రవికుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు జిల్లా అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత ప్రజల అవసరాల దృష్ట్యా అభివృద్ధి పనులు చేపట్టడంలో ప్రభుత్వం అనేక రకాలుగా పనులు చేపట్టడం జరిగిందన్నారు. అవి మున్సిపాలిటీలో 5732 ఇళ్లకు ఇంటి పన్ను వసూలు చేస్తున్నారని మిగతా 263 ఇళ్లతో పాటు గుర్తించని ఇళ్లకు కూడా పన్ను వసూలు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. వార్షిక బడ్జెట్ రూ, 2.40కోట్లు అంచనా కాగా అందులో రూ. 1.80 కోట్ల మేర వసూలు చేయడం హర్షనీయమన్నారు. జాతీయ రహదారిపై హోర్డింగ్‌ల విషయంలో పన్నులు విధించడంలో అపార్ట్‌మెంట్లకు మొదటి, రెండో అంతస్తులకు తప్ప మిగతా అంతస్తులకు పన్నులు విధించకపోవడంతో ఆదాయం సమకూరడం లేదన్నారు. అదేవిధంగా ఎమ్మెల్సీ నిధులు రూ. 85 లక్షలు కేటాయించగా పనులు పూర్తయినా బిల్లులు రాలేదని వివిధ వార్డుల కౌన్సిలర్లు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే ఇంజనీరింగ్ అధికారిని నిలదీశారు. చేసిన పనులకు బిల్లులు ఇప్పించకుంటే మరో పని చేసేందుకు ఎవరు ముందుకు వస్తారని ప్రశ్నించారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్, తహసీల్దార్ పిల్లి రాంప్రసాద్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.


మున్సిపల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

పేదలకు సీఎంఆర్‌ఎఫ్ అండ

● ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

మహబూబాబాద్ : పేదలకు సీఎం రిలీఫ్‌ఫండ్ అండ అని స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం రూ 31,11,000 విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్‌ను 97 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులను అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీలో వర్తించని వ్యాధుల కోసమే సీఎం రిలీఫ్‌ఫండ్ అని అన్నారు. కార్యక్రమంలో గద్దె రవి, తేళ్ల శ్రీనివాస్, రాజు, రఘు పాల్గొన్నారు.

ఘనంగా గంగమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన

కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రంలో గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఇటీవల మృతిచెందిన మహేందర్ కుటుంబాన్ని పరామర్శించి, రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. గాయత్రి గ్రానైట్స్ అధినేత వద్దిరాజు కిషన్, జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నజీర్‌అహ్మద్, వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్‌రెడ్డి, కేసముద్రం పీఏసీఎస్ చైర్మన్ వెంకన్న, సర్పంచ్ రామ్మూర్తి, కట్టయ్య పాల్గొన్నారు.


సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

కరెంట్‌తో చేపలవేట ప్రమాదకరం

● ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ


ఆర్థికసాయం అందజేస్తున్న ఎమ్మెల్యే హరిప్రియ

గార్ల : కరెంట్‌తో చేపల వేట ప్రమాదకరం అని ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. గురువారం మండలంలోని రాంపురంలో చేపల వేటకు వెళ్లి విద్యుదాఘాతంతో మృతి చెందిన సిరిమర్తి శ్రీను కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించి మృతుడి భార్యకు నగదు రూ.5000 ఆర్థికసహాయం అందజేశారు. కరెంట్‌తో చేపల పడుతున్నట్లు తెలిస్తే, గ్రామస్తులు పోలీసులకు, విద్యుత్ అధికారులకు వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ ఎం శివాజీచౌహాన్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, సర్పంచ్‌లు తారాబాయి, బి మోతీలాల్, మీగడ శ్రీనివాస్, కడియం వెంకన్న, ఎస్ శ్రీను, తదితరులు ఉన్నారు.

ప్రతి గ్రామంలో జెండా ఎగురవేయాలి

నెల్లికుదురు: ప్రతి గ్రామంలో కల్లు గీతకార్మిక సంఘం జెండాలు ఎగురవేయాలని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎంవీ రమణ కార్మికులకు పిలుపునిచ్చారు. మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లిలో కల్లు గీత కార్మిక సంఘం గ్రామ అధ్యక్షుడు పెరుమాండ్ల శంకర్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన జెండా గద్దెపై గురువారం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ కులస్తులంతా ఏకతాటిపై నడిచి సత్తా చాటాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గౌని వెంకన్న, మండల అధ్యక్షుడు రాయిపెల్లి వెంకటేశ్వర్లు, గౌడ సంఘం నాయకులు వెంకన్న, శ్రీనివాస్, లింగమూర్తి, రాములు, సతీష్, ప్రభాకర్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.


కల్లు గీతకార్మిక సంఘం జెండాను ఆవిష్కరిస్తున్న ఎంవీ రమణ

ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన రాణాప్రతాప్

నెల్లికుదురు: నెల్లికుదురు సబ్ ఇన్‌స్పెక్టర్‌గా బి.రాణాప్రతాప్ గురువారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్సైగా విధులు నిర్వహించిన పత్తిపాక జితేందర్ జిల్లా ఎస్పీ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఎస్పీ కార్యాలయం నుంచి వచ్చిన రాణాప్రతాప్ ఇక్కడ బాధ్యతలు స్వీకరించారు.

తాటి, ఈత వనాల ధ్వంసం హేయమైన చర్య


మాట్లాడుతున్న శ్రీనివాస్‌గౌడ్

కురవి: మండలంలోని నల్లెల్లలో తాటి, ఈత వనాలను నిప్పుపెట్టి కాల్చి ధ్వంసం చేయడం హేయమైన చర్య అని, వనాలను ధ్వంసం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ గీత పనివారల సంఘం రాష్ట్ర కార్యదర్శి పోగుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం గ్రామంలో చెరువు కట్టకు ఆనుకుని ఉన్న స్థలంలో ధ్వంసమైన ఈత, తాటి చెట్లను పరిశీలించారు. ఆయన వెంట సొసైటీ అధ్యక్షుడు బండి ఉప్పలయ్య, నాయకులు అంబటి మల్లికార్జున్, బట్టు యాలాద్రి, కొంపెల్లి మల్లయ్య, బండి లింగయ్య, శ్రీశైలం, నరసింహులు, బండి వెంకన్న, వీరన్న, తదితరులు ఉన్నారు.

గీత కార్మికులను ఆదుకోవాలి

నెహ్రూ సెంటర్: గీత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర గీత పనివారాల సంఘం రాష్ట్ర కార్యదర్శి పోగుల శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తాటిచెట్టు పైనుంచి పడి తీవ్ర గాయాలపాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కృష్ణను గురువారం పరామర్శించారు. ఆయన వెంట సంఘం జిల్లా అధ్యక్షులు దొంతు రామ్మూర్తి, జిల్లా కార్యదర్శి బాబు, పర్వతగిరి ఉపసర్పంచ్ రాంపల్లి వెంకన్న, రమేష్, సునీల్ మల్లయ్య, రవి ఉన్నారు.

హోమియోతో దీర్ఘకాలిక వ్యాధులు మాయం

గూడూరు : హోమియో వైద్యంతో దీర్ఘకాలిక వ్యాధులు నయమవుతాయని డాక్టర్ రజిత అన్నారు. మండలంలోని మచ్చర్లలో గురువారం హోమియో వైద్యంపై అవగాహన కల్పించారు. ఇంటింటి సర్వే నిర్వహించి రోగాలతో ఇబ్బంది పడుతున్న వారిని గుర్తించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ శుక్రవారం మచ్చర్లలో నిర్వహించనున్న హోమియో వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఫార్మసిస్టు అన్సర్, ఇందుమతి, పద్మ, శైలజ, సంజీవరావు పాల్గొన్నారు.

దీర్ఘకాలిక వ్యాధులపై నిర్లక్ష్యం తగదు

గార్ల: దీర్ఘకాలిక వ్యాధులపై రోగులు నిర్లక్ష్యం చేయకుండా ప్రతీ నెల వైద్యపరీక్షలు చేయించుకొని మందులు వాడాలని ముల్లనూరు పీహెచ్‌సీ డాక్టర్ అవినాష్ సూచించారు. గురువారం జన్ ఔషధి దివాస్ కార్యక్రమంలో భాగంగా బుద్దారం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన వైద్య శిబిరంలో దీర్ఘకాలిక రోగులకు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. శిబిరంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

పెద్దవంగర : మహిళల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య అన్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం మండలంలోని చిట్యాలలో రైతు వేదికలో జరిగిన కార్యక్రమానికి ఆమె హాజరై స్థానిక మహిళలను శాలువాలతో సన్మానించారు. సెర్ప్, స్త్రీనిధి సాకారంతో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు మిషన్ శిబిరాన్ని సందర్శించి, మహిళలు నేర్చుకుని కుట్టిన దుస్తులను పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీఎం నరేంద్ర కుమార్, ఏఈఓ మానస, పీఈటీ గీత, ట్రైనర్ శ్రీలత, సీసీ సుధాకర్, పాల్గొన్నారు.

కేజీబీవీ ప్రిన్సిపాల్‌కు సన్మానం

ఉత్తమ విద్యాబోధన, అంకిత భావాలతో చేపట్టిన బాధ్యతలకు గాను స్థానిక కస్తూర్బాగాంధీ గురుకుల విద్యాలయ ప్రిన్సిపాల్ స్రవంతిని గుర్తించారు. ఇటీవల జిల్లా కేంద్రంలోని నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భా గంగా కలెక్టర్ శశాంక, జాయింట్ కలెక్టర్ అభిలాష అభినవ్, ఎంపీ మాలోతు కవిత, ఎమ్మెల్యే శంకర్ నాయక్ చేతుల మీదుగా సన్మానం పొందారు. గతేడాది పాఠశాలలోని విద్యార్థులు పదిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించడంలో ప్రత్యేక చొరవ చూపారు.


పెద్దవంగర : ప్రిన్సిపాల్ స్రవంతిని సన్మానిస్తున్న కలెక్టర్ శశాంక, అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్

మహిళలకు క్రీడాపోటీలు

డోర్నకల్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక జెడ్పీహెచ్‌ఎస్‌లో ప్రభుత్వ ఉద్యోగులకు, పోటీల్లో కౌన్సిలర్లు, వివిధ శాఖలకు చెందిన మహిళా ఉద్యోగులు క్రీడాపోటీలు నిర్వహించారు. జెడ్పీహెచ్‌ఎస్ క్రీడామైదానంలో మహిళలకు మ్యూజికల్ చైర్, టగ్ ఆఫ్ వార్, కబడ్డీ, స్కిప్పింగ్ పోటీలు నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, కమిషనర్ శ్రీనివాసరావు, మేనేజర్ ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి వ్యక్తికి కంటిచూపు ముఖ్యం


గూడూరు: జెడ్పీటీసీ సుచిత్రను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

తొర్రూరు రూరల్: ప్రతి వ్యక్తి తమ జీవనాన్ని కొనసాగించాలంటే కంటి చూపు ఎంతో ముఖ్యమని ఎంపీపీ తూర్పాటి అంజయ్య అన్నారు. గురువారం మండలంలోని కర్కాలలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సురేఖ, ఎంపీటీసీ గోపమ్మ, మండల కోఆప్షన్ సభ్యుడు అంకూస్, ఉప సర్పంచ్ వెంకన్న, పాల్గొన్నారు.

దంతాలపల్లి: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లాపరిషత్ ఉపాధ్యక్షులు నూకల వెంకటేశ్వరరెడ్డి కోరారు. మండలంలోని పెద్దముప్పారంలో గురువారం సర్పంచ్ నూకల హిమబిందుతో కలిసి కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, వైద్యసిబ్బంది, పాల్గొన్నారు.

గూడూరు: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని గ్రామీణులు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ గుగులోతు సుచిత్ర అన్నారు. మండలంలోని మదనాపురంలో గురువారం ఆమె కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆరె వీరన్నయాదవ్, సర్పంచ్ రణధీర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

చిరుధాన్యాలు చిన్నారులకు ఆరోగ్యం

కొత్తగూడ: చిరుధాన్యాలతో తయారు చేసిన ఆహారం తినిపించడంతో పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రామలక్ష్మి అన్నారు. మండలంలోని గోవిందాపూర్ అంగన్‌వాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు.

చిన్నగూడూరు : చిరుధాన్యాలతో పోషక విలువలు పెరుగుతాయని ఎంపీపీ వల్లూరి పద్మ వెంకట్‌రెడ్డి అన్నారు. ఈ ఏడాది 'అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం' నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం చిరుధాన్యాల ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేసేలా అవగాహన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. అంగన్వాడీ టీచర్స్, గర్భిణీలు, బాలింతలకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

గూడూరు: అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం అందిస్తున్న చిరుధాన్యాలు, పౌష్టికాహారం భుజించడంతో గర్భిణీతో పాటు పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్ అన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం చిరుధాన్యాల సంవత్సరాన్ని పురస్కరించుకొని గర్భిణీ, బాలింతలకు చిరుధాన్యాల విశిష్టతను వివరించారు.

ఎస్సీ వర్గీకరణలో ప్రభుత్వాల జాప్యం

కేసముద్రం: ఎస్సీ వర్గీకరణ చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాప్యం చేస్తున్నాయని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కంటిపుడి అరుణ్‌కుమార్, జిల్లా కార్యదర్శి జల్లె యాకాంబ్రం అన్నారు. గురువారం మండలంలోని కాట్రపల్లిలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు.

బీజేపీ నాయకుల పరామర్శ

నెహ్రూసెంటర్: పట్టణంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో విద్యార్థుల ఫుడ్ పాయిజన్ తో అస్వస్థతకు గురైన విద్యార్థులను మానుకోట ఆస్పత్రిలో గురువారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రామచందర్ రావు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కస్తూర్బా పాఠశాలను సందర్శించారు. మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

ఆదర్శ విప్లవవాది రవన్న

బయ్యారం: నమ్మిన సిద్ధాంతాన్ని ప్రాణాలు విడిచేవరకు ఆచరించిన రాయల సుభాష్‌చంద్రబోస్ (రవన్న) ఆదర్శ విప్లవవాది అని ప్రజాపంథా మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యం అన్నారు. గురువారం బయ్యారంలో నిర్వహించిన రవన్న వర్ధంతి కార్యక్రమానుద్దేశించి ఆయన మాట్లాడారు.రవన్న చూపిన బాటలో విప్లవశ్రేణులు నిలబడాలన్నారు.

గ్రామాభివృద్ధే లక్ష్యం

గూడూరు : గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్, ఎంపీటీసీ కత్తి స్వామి అన్నారు. మండల కేంద్రంలోని శివాలయం వీధి నుంచి బద్ది పోచమ్మగుడి వరకు గురువారం ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను వారు ప్రారంభించారు.

కేటీఆర్ సభ అధికార దుర్వినియోగానికి నిదర్శనం

తొర్రూరు: డివిజన్ కేంద్రంలో నిర్వహించిన కేటీఆర్ సభ అధికార దుర్వినియోగానికి నిదర్శనమని మాజీ టీపీసీసీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వర్‌రావు అన్నారు. గురువారం తొర్రూరులో పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రూ.కోట్లు వెచ్చించి నిర్వహించిన కేటీఆర్ సభ అధికార పార్టీ బలప్రదర్శన సభగా మారిందన్నారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన రూ.25 కోట్లకు అతీగతి లేదని, కేటీఆర్ మరో రూ.25 కోట్లు ప్రకటించడం హాస్యాస్పదమన్నారు.

'పది'లో మంచి ఫలితాలు సాధించాలి

మహబూబాబాద్ రూరల్ : విద్యార్థులు పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మంచి ర్యాంకులు సాధించి తమ తల్లిదండ్రులు, పాఠశాల, ఉపాధ్యాయులకు మంచిపేరు తీసుకురావాలని భగత్ సింగ్ స్టడీ సర్కిల్ అధ్యక్షుడు కళ్యం వీరారెడ్డి అన్నారు. మండలంలోని కంబాలపల్లి జెడ్పీ స్కూల్ విద్యార్థులకు భగత్ సింగ్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో పరీక్ష సామగ్రిని గురువారం పంపిణీ చేశారు.

సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

తొర్రూరు: సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని ధర్మశ్రీ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకురాలు ధరావత్ విమల అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ధర్మశ్రీ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం డివిజన్ కేంద్రంలోని బంజారానగర్ ఆంజనేయస్వామి ఆలయంలో మహిళలను సత్కరించారు.

పౌష్టికాహారంపై అవగాహన కలిగి ఉండాలి

డోర్నకల్: పౌష్టికాహారంపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తోడేళ్లగూడెం సర్పంచ్ పగడాల అంజయ్య అన్నారు. గ్రామంలో ఐసీడీఎస్ డోర్నకల్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన మానుకోట మహిళా శిశు మహోత్సవాల్లో పౌష్టిక విలువలు కలిగిన వివిధ ఆహార పదార్థాలు, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లతో ప్రదర్శన నిర్వహించారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

మహబూబాబాద్ రూరల్ : తెలుగు సమితి ఆఫ్ నెబ్రాస్కా యూఎస్‌ఏ వారి సహకారంతో స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ ద్వారా మండలంలోని మాధవాపురం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పరీక్ష సామగ్రి ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు రామసహాయం శ్రీధర్‌రెడ్డి, కృష్ణయ్య, పాల్గొన్నారు.

లారీ బోల్తా

నెల్లికుదురు: ప్రమాదవశాత్తు రెడ్‌మిక్స్ లారీ బోల్తాకొట్టింది. ఈ సంఘటనలో డ్రైవర్‌కు తీవ్ర గాయాలతో బయట పడిన సంఘటన మండలంలోని బంజర గ్రామ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్‌లోని రెడ్‌మిక్స్ క్రషర్ నుంచి మండలంలోని లక్ష్మిపురంలో సీసీ రోడ్డు పనుల కోసం లారీ లోడుతో గ్రామానికి వెళ్లి అన్‌లోడ్ చేసినట్లు తెలిపారు. తిరుగు ప్రయాణంతో లక్ష్మిపురం రోడ్‌లో వస్తూ బంజర శివారులో ప్రమాదవశాత్తు అదుపు తప్పి రోడ్డు పక్కనున్న గుంతలో బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ శంకర్ క్యాబిన్‌లో ఇరుక్కుపోయాడు. పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సంఘటన స్థలానికి చేరుకుని జేసీబీ సహాయంతో డ్రైవర్‌ను ప్రాణాలతో బయటకు తీసి 108 వాహనంలో మహబూబాబాద్ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

నెహ్రూసెంటర్ : స్థానిక కస్తూర్బాగాంధీ పాఠశాలలో విద్యార్థులకు అస్వస్థతకు గురైన సంఘటనపై విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పార్టీ, పలు సంఘాల నాయకులు గురువారం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ఏదో ఒక హాస్టల్లో ఫుడ్ పాయిజన్, విద్యార్థుల అస్వస్థత జరుగుతున్నాయని ఉన్నతాధికారులు స్పందించి ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టాలని కోరారు.

సమ్మెను జయప్రదం చేయండి

నెహ్రూసెంటర్: మహిళా సంఘాల సభ్యుల అభ్యున్నతికి, మహిళల సామాజిక, ఆర్థిక పరిస్థితులు మెరుగవ్వడానికి క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఐకేపీ, వీఓఎల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 16,17,18 తేదీల్లో జరిగే రాష్ట్రవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ కోరారు. గురువారం సీఐటీయూ కార్యాలయంలో వెలిశాల సుధాకర్ అధ్యక్షతన ఐకేపీ, వీఏఓ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఉపేందర్ మాట్లాడుతూ మహిళల్లో ఆర్థిక చైతన్యం పెంపొందించే క్రమంలో డ్వాక్రాగ్రూపుల ఏర్పాటు, నిర్వహణలతో పాటు ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నారని తెలిపారు. సమావేశంలో నాయకులు చింతా మౌనిక, కృష్ణవేణి, శ్రీలత పురుషోత్తం, లలిత, సైదులు, శ్రీలత, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

హైస్కూల్‌లో ఆకతాయిల అగడాలు

కురవి: స్థానిక జెడ్పీ హైస్కూల్ మైదానం వెనుక భాగంలో ఉన్న తరగతి గదుల ఫర్నీచర్, విద్యుత్ మీటర్‌తో పాటు కుర్చీలు, బెంచీలను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. గురువారం ధ్వంసమైన తరగతి గదులను ఎస్‌ఎంసీ చైర్మన్ మిర్యాల లక్ష్మయ్య, హెచ్‌ఎం జయసాగర్‌లు గురువారం పరిశీలించారు. ఈ సంఘటనపై ఎస్‌ఎంసీ చైర్మన్ మిర్యాల లక్ష్మయ్య కురవి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు వివరించారు. ఆకతాయిలు మద్యం సేవిస్తు మైదానంలోకి వెళ్లి తరగతి గదులను ధ్వంసం చేశారన్నారు. పోలీసులు రాత్రి, సమయాల్లో గస్తీ తిరగకపోవడం వల్లనే ఆకతాయిల ఆగడాలకు అంతులేకుండా పోతుందని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.

జయంతి సభను జయప్రదం చేయాలి

నెల్లికుదురు: ఈ నెల 15న మండలకేంద్రంలోని విశ్రాంతి భవనంలో బీఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించే కాన్షీరాం 89వ జయంతిని జయప్రదం చేయాలని బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మండల ఇన్‌చార్జ్ ఇస్సంపెల్లి ఉపేందర్ అభిమానులు, కార్యకర్తలు, యువతకు పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో కరపత్రాలను విడుదల చేశారు.

విద్యా సదస్సును జయప్రదం చేయండి


పెద్దవంగర: విద్యా సదస్సును జయప్రదం చేయాలని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు సోమారపు ఐలయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని టీపీటీఎఫ్ ఎమ్మార్సీలో మండల అధ్యక్షుడు చిక్కాల సతీష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 11న నాగారం స్టేజి కేకేఎస్ గార్డెన్‌లో నిర్వహించ తలపెట్టిన విద్యా సదస్సుకు ఉపాధ్యాయులు, మేధావులు, విద్యార్థులు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ నాయకులు దేవేందర్, సురేష్, ప్రతాప్ రెడ్డి, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

మహబూబాబాద్ రూరల్ : తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 11న నిర్వహించనున్న విద్యా సదస్సును విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు రాచకొండ ఉపేందర్ పిలుపునిచ్చారు. వేమునూరు ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యాసదస్సు కరపత్రాలను గు రువారం ఆయన ఆవిష్కరించారు. టీపీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్, శ్రీని వాస్, వీరన్న, శ్రీనివాస్, స్వామినాథ్ బాబు, వాగ్య, అశోక్ పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

దంతాలపల్లి/ కురవి/తొర్రూరు రూరల్ : దంతాలపల్లి జెడ్పీ పాఠశాలలో స్వయంపరిపాలన దినోత్సవం గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కురవి మండలంలోని కొత్తూరు(సీ) గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వయంపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. డీఈఓగా ఎం.ప్రశాంత్, ఎంఈఓగా బాబురావు, హెచ్‌ఎంగా నవజీవన్, వ్యవహరించారు. తొర్రూరు మండలం అమ్మాపురం జిల్లా పరిషత్, కంఠాయపాలెం పాఠశాలల్లో స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు.


కురవి : స్వయంపాలన దినోత్సవంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

క్లుప్తంగా

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలిగా కాంతమ్మ

మరిపెడ: బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలిగా మరిపెడకు చెందిన భూక్య కాంతమ్మను నియమిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రామచంద్రారావు తెలిపారు. ఈ సందర్భంగా కాంతమ్మ మాట్లాడుతూ తన నియమాకానికి సహకరించిన జిల్లా ఇన్‌చార్జ్ కట్టా సుధాకర్‌రెడ్డి, ఎడ్ల అశోక్‌రెడ్డి, సీతయ్య, చీకటి మహేష్‌గౌడ్, లక్ష్మణ్‌నాయక్, పూర్ణచందర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

రుణమాఫీ చేస్తాం

గార్ల : రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తామని ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ జి రవి అన్నారు. గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల హామీలు విస్మరించిన కేసీఆర్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణగౌడ్, సాయికుమార్, సురేష్, దేశ్యానాయక్, ఆనంద్, రవి నాయక్, రాజేష్, పాల్గొన్నారు.

పంటలపై అవగాహన

నర్సింహులపేట: మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం వ్యవసాయ శాఖ అధ్వర్యంలో యాసంగి పంటలపై కేవీకే మల్యాల శాస్త్రవేత్తలచే రైతులకు అవగాహన కల్పించారు. శాస్త్రవేత్తలు కిశోర్, ఉషశ్రీ మాట్లాడుతూ ఆర్గానిక్ పార్మింగ్, సహజ వనరులచే పండించాలని వివరించారు.కార్యక్రమంలో ఎంపీటీసీ మధు, రైతు సమితి కో-ఆర్డినేటర్లు నవీన్, ప్రభాకర్‌రెడ్డి, అశోక్, ఏఈఓలు పాల్గొన్నారు.

ఆలయానికి 'ఏసీ' వితరణ

కురవి: స్థానిక భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి ఆలయానికి హైదరాబాద్‌లోని నాచారంకు చెందిన విష్ణుడిజిటల్ యజమాని అరకుల వినోద్‌గౌడ్ 'ఏసీ' యంత్రాన్ని గురువారం బహూకరించారు. వినోద్‌గౌడ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మహేష్, సుమన్, నవీన్ పాల్గొన్నారు.

స్కూల్‌కు స్పీకర్ బహూకరణ

కురవి : మండలంలోని సూదనపల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థి వెంపటి నరేష్-రేవతి దంపతులు మల్టీపర్పస్ స్పీకర్‌ను గురువారం బహూకరించారు. హెచ్‌ఎం ధరావత్ వెంకన్న మాట్లాడుతూ చదువుకున్న పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థి స్పీకర్‌ను బహూకరించడం అభినందనీయమన్నారు. ఎస్‌ఎంసీ చైర్మన్ వెంకటనర్సయ్య, ఎంపీటీసీ అడిదెల దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సీమంతాలు



కేసముద్రం: మహిళా శిశు మాసోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలో గర్భిణీలకు సామూహిక సీమంతాలు చేశారు. గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అంగన్‌వాడీ సూపర్‌వైజర్ దుర్గా అవగాహన కల్పించారు. ఉపసర్పంచ్ నాగమణి, కవిత, ఏఎస్‌ఎం ప్రేమలత, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ అర్బన్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2022-23 విద్యా సంవత్సరానికి అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డి.రాజు గురువారం తెలిపారు. కళాశాలలో కామర్స్ బోధించుటకు, ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు సబ్జెక్టులో 55 శాతం మార్కులు ఉండాలన్నారు. ఈనెల 13న సాయంత్రం నాలుగు గంటల లోగా అభ్యర్థులు తమ దరఖాస్తు, విద్యా సర్టిఫికెట్ జిరాక్స్‌లనుఅందజేయాలన్నారు. ఇంటర్వ్యూ 14న కళాశాలలో ఉంటుందన్నారు.

ప్రధానోపాధ్యాయుడి కృషి అభినందనీయం

డోర్నకల్ : విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు చిలుకోడు ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయుడు చేస్తున్న కృషి అభినందనీయమని ఎంపీపీ ధరంసోత్ బాలునాయక్ పేర్కొన్నారు. పాఠశాలలో పాఠశాలకు గైర్హాజర్ కాకుండా క్రమంతప్పకుండా వచ్చే విద్యార్థులకు హెచ్‌ఎం తలారి విద్యాసాగర్ తన సొంత డబ్బులతో ప్రతీనెలా నగదు పురస్కారాలు అందిస్తున్నాడు. గురువారం పాఠశాలలో ఎంపీపీ చేతుల మీదుగా నగదు పురస్కారాలు అందించారు.ఉపాధ్యాయులు, విద్యార్థుల పాల్గొన్నారు.

బోస్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

కేసముద్రం: పేదప్రజల సమస్యలపై, దోపిడీ, వివక్షత పోవాలని పోరాడిన రాయల సుభాష్ చంద్రబోస్ ఆశయాలను, ముందుకు తీసుకెళ్లాలని సీపీఐ(ఎంఎల్)ప్రజాపంథా మండల సంయుక్త కార్యదర్శి భాస్కర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సభ వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు మౌలానా, సుధాకర్, వెంకన్న, బాలు పాల్గొన్నారు.